సంపుటి - 4 ఫిబ్రవరి-2021 సంచిక-3

# జీవస్వరం

ఆధ్యాత్మిక మాస పత్రిక


తండ్రి గారి సందేశం............................................3

వాగ్దానం...........................................................5

ఆది తల్లిదండ్రుల పాపము.......................................7

తపస్సు కాలము..................................................9

బైబిల్ దర్శనం .................................................11

ఏంజెల్స్ కార్నర్.................................................13

శుభవచనం బైబిల్ క్విజ్........................................15

ఇంద్రధనుస్సు...................................................17


నిజమైన ప్రేమ..................................................18

బైబిల్ దృశ్యమాలిక.............................................20

శుభవచనం బైబిల్ క్విజ్ జవాబులు..........................23









**ముద్రణానుమతి**

**బిషప్ ప్రిన్స్ అంతోని గారు**
**ఆదిలాబాద్ గురుపీఠ మేత్రాణులు**



**సంపాదక వర్గం**

| | |
|---|---|
| ఫాదర్ సిజో | ఫాదర్ యోహాన్ |
| ఫాదర్ మహేశ్ | సిస్టర్ క్రిస్టీన CMC |
| సిస్టర్ హృదయ ASMI | Mr. J. లూర్దు స్వామి |
| Mr. M. సత్యం | Mrs. K. శ్రీలత |

**టైపింగ్ సహకారం** – D. ప్రిన్సి



**జీవస్వరం**
**బిషప్స్ హౌస్**
**మంచిర్యాల- 504 208**
**మంచిర్యాల జిల్లా**
**తెలంగాణ**

**Cell: 09398764408**
**Email ID - jeevaswaramadilabad@gmail.com**

**Jeevaswaram**
**Bishop's House**
Mancherial - 504 208
Mancherial Dist
Telangana State

**"నిరీక్షణకు మూలమగు దేవుడు, ఆయన యందలి మీ విశ్వాసము ద్వారా మీకు సంపూర్ణమగు ఆనందమును, సమాధానమును కలిగించునుగాక! పవిత్రాత్మ ప్రభావమున మీ నిరీక్షణ సంపూర్ణమగును".**

**(రోమీ 15, 13)**

## నోవెల్ కరోనా వైరస్ (కొవిడ్-19) నుండి విడుదల కొరకు ప్రార్థన

మహాకృపాసంపన్నుడైన పరమతండ్రి, మీరు ఈ లోకమంతటిపై, మానవులందరిపై మీ ప్రేమను కుమ్మరిస్తున్నారు. అందరిపై ప్రత్యేకముగా అనారోగ్యముతో బాధపడుతున్న వారిపై మీ అనుగ్రహములను కురిపిస్తున్నారు. ఓ ప్రభువా, కరోనా వైరస్ సోకిన వారిని మీకు సమర్పించి ప్రార్థిస్తున్నాము. "అతడు పొందిన దెబ్బల ద్వారా మనకు ఆరోగ్యము చేకూరెను" అన్న వాక్యమును ఆధారముగా చేసికొని మీ సన్నిధిలో మొరపెడుతున్నాము. మా కన్నీటి మొరను ఆలకించండి. కరోనా వైరస్ సోకిన వారిపై మీ దయగల హస్తమును చాపండి. వారిని స్వస్థపరచండి. ఈ వైరస్ సోకిన వారిని, దానికి బలైపోతున్న వారి కుటుంబాలను ఓదార్చండి. రోగులకు చికిత్సనందిస్తున్న వైద్యులను, వారికి సహాయం చేస్తున్న వారిని, ప్రభుత్వ యంత్రాంగమును దీవించండి. ఈ వైరస్‌కు మందును కనుగొనుటకు చేసే పరిశోధనలను, అన్ని ప్రయత్నాలను ఫలవంతం చేయండి. ప్రపంచమంతటిపై మీ స్వస్థత వరమును జడివానలా కురిపించండి. ఈ వైరస్ మాకు సోకకుండా ఉండుటకు మీ సంరక్షణను మాకు దయచేయండి. ఈ ప్రార్థనను పరమవైద్యుడైన యేసు క్రీస్తు నామమున వేడుకుంటున్నాము. ఆమెన్.

# తండ్రి గారి సందేశం....



## శోధనలను జయించడానికి ఆయుధం దేవుని వాక్యం

**క్రీస్తు నాథుని యందు ప్రియ సహోదరీ సహోదరులారా!**

యేసు తన బహిరంగ జీవితం ప్రారంభించే ముందు ఎడారిలో 40 రోజులు ఉపవాసముండి ప్రార్థించాడు. అప్పుడు యేసుకు ఆకలైంది. ఆ సమయములో సైతాను యేసుని సమీపించి "నీవు దేవుని కుమారుడవైనచో ఈ రాళ్లను రొట్టెలుగా మార్చుము" అన్నాడు. తనలో ఉన్న దైవీకశక్తి స్వంతం అవసరానికి ఉపయోగించుకొనుటకు ఇది ప్రేరేపణ. స్వంత అవసరానికి గల ఈ శోధనను యేసు పరిశుద్ధ వాక్యంతో జయించాడు. "మానవుడు కేవలము రొట్టెవలననే జీవింపడు కాని దేవుడు వచించు ప్రతి వాక్కు వలన జీవించును అని వ్రాయబడియున్నది". అని యేసు అన్నాడు (మత్తయి 4,4).

పిమ్మట సైతాను ఆయనను పరిశుద్ధ నగరములోని దేవాలయ శిఖరమున నిలిపి, రెండవ మారు శోధించింది. "నీవు దేవుని కుమారుడైనచో ఈ శిఖరము నుండి క్రిందికి దుముకుము. నిన్ను గూర్చి దేవుడు తన దూతలకు ఆజ్ఞ ఇచ్చును. రాళ్ల పైబడి గాయపడకుండునట్లు నిన్ను వారు తమ చేతులతో ఎత్తిపట్టుకుంటారు" కాని "ప్రభువునైన నీ దేవుని నీవు శోధింపరాదు అని లేఖనమున వ్రాయబడియున్నది" (మత్తయి 4,7) అనే వాక్యంతో ఆ శోధనను జయించాడు.

"మరల సైతాను యేసును మిక్కిలి ఎత్తయిన పర్వత శిఖరమున చేర్చి, భువియందలి రాజ్యములను అన్నిటిని, వాని వైభవమును చూపి నీవు సాష్టాంగపడి నన్ను ఆరాధించిన ఎడల నీకు ఈ సమస్తమును ఇచ్చెదను" అన్నాడు. ఈ లోక సంపదలు, గొప్ప స్థానములు పొందుటకు గల ఈ శోధనను ఆయన జయించాడు. "సైతానూ! పొమ్ము! ప్రభువైన నీ దేవుని ఆరాధింపుము. ఆయనను మాత్రమే సేవింపుము అని వ్రాయబడియున్నది" అని యేసు పలికాడు (మత్తయి 4,10). అప్పుడు సైతాను ఆయనను విడిచి పోయింది. సంపద, అధికారం, సుఖజీవితం – వీటి కొరకు యేసు శోధింపబడ్డాడు. మన జీవితములో కూడ ఇలాంటి శోధనలు రావచ్చు. అప్పుడు యేసువలే మనము దానిని జయించాలి. ఉపవాసము, ప్రార్థన, వాక్యము ద్వారా ఆత్మశక్తి పొందియున్నందుకు యేసుకు శోధనలను జయించుటకు శక్తి వచ్చింది. దైవపుత్రుడైన యేసును శోధించిన సైతాను మనలను కూడ శోధించుటకు వివిధ రీతిలో వస్తాడు. "మీ శత్రువగు సైతాను గర్జించు సింహమువలె తిరుగుచు ఎవరినేని గబళింప చూచుచున్నాడు" అని పునీత పేతురు మనతో చెప్పున్నాడు (1 పేతురు 5,8). శోధనలను

జయించడానికి ఉపవాసం, ప్రార్థన, దేవుని వాక్యం మనకు దోహదపడుతుంది.

**దైవవాక్కుపై ఆధారపడిన జీవితం**

శోధనలను జయించుటకు మనకు శక్తి నిచ్చేది దైవవచనమే. "నేను నీకు ద్రోహముగా పాపము చేయకుండుటకు గాను నీ వాక్యమును నా హృదయమున నిల్పుకొంటిని" (కీర్తన 119,11) అని కీర్తన కారుడు చెప్తున్నాడు. దైవ వచనం పాపమార్గము నుండి మనలని రక్షించి. అది మనలను శుద్ధీకరిస్తుంది (యోహాను 15,3). "సత్యము నందు వారిని ప్రతిష్ఠించుము, నీ వాక్కు సత్యము" అని యేసు శిష్యుల కొరకు తండ్రితో ప్రార్థించాడు (యోహాను 17,17). ప్రతి దినం దైవవచనం చదివి దానిలో చెప్పినట్లు జీవిస్తే మనం పావములో పడిపోము. దేవుని వచనం "నా పాదములకు దీపము, నా త్రోవకు వెలుగు" (119,105). దైవవచనం చదివి, ధ్యానించి, దానిలో చెప్పినట్లు, జీవించేవాడు రాయి మీద ఇల్లు కట్టిన వివేకవంతుడైన మనిషికి సమానం (మత్తయి 7,24). ఏ ఇబ్బందులు వచ్చినా గానీ నిరాశ చెందకుండా నిరీక్షణతో జీవించుటకు దైవవాక్కుపై ఆధారపడిన జీవితం మనకు శక్తినిస్తుంది. ప్రతి మానవమాత్రుడి యొక్క అతి ముఖ్యమైన బలహీనతలు ఏమిటో, మనల్ని తన వశంలో ఎలా ఉంచుకోవాలో కుమారుడైన యేసు ప్రభును సైతాను శోధించిన శోధనలను జయించి మనల్ని మనం శుద్ధీకరించుకోవడానికి ఈ తపస్సు కాలం గొప్ప అవకాశమని మనం గ్రహించాలి.

ప్రియ సహోదరీ సహోదరులారా! యేసు ప్రభు ఏ విధంగా దేవుని వాక్యం ద్వారా శోధనలను జయించాడో ఆయన పొందిన శోధనలను బట్టి మనకు అర్థం అవుతుంది. కాబట్టి మనం మన అనుదిన జీవితంలో దేవుని వాక్యాన్ని ఆధారంగా చేసుకొని ముందుకు సాగుదాం. ఆ విధంగా మన జీవితంలో ఎదురయ్యే అన్ని శోధనలను ఎదురుకుందాం. సైతాను పన్నె అన్ని పన్నాగముల నుండి మనలను విడిపించడానికి దేవుని శక్తి ఎంతో తోడ్పడుతుంది. కాబట్టి ఈ తపస్సు కాలములో ప్రత్యేకముగా మనం దేవుని వాక్యాన్ని చదవడానికి సమయం కేటాయిద్దాం. దేవుని వాక్యాన్ని చదవడానికి అదే విధంగా పాటించడానికి శాయ శక్తులా మనం ప్రయత్నిద్దాం. ఆ విధంగా తపస్సు కాలము మనకు, మన కుటుంబానికి ఆశీర్వాదకరంగా మారడానికి మనమందరం ప్రయత్నిద్దాం. దేవుని వాక్యం మనందరినికి శక్తి నిచ్చును గాక! ఆమెన్.

**జీవము గలిగిన సజీవ దేవుని జీవస్వరం**
**మనలనందరిని జీవింపజేయును గాక. ఆమెన్.**

**క్రీస్తు నందు మీ తండ్రి**
**బిషప్ ప్రిన్స్ అంతోని**
ఆదిలాబాద్ గురుపీఠ మేత్రాణులు



## వాగ్దానం

1. ప్రభువు తాను మాట ఇచ్చినట్లే యిస్రాయేలు ప్రజలకు శాంతిని ప్రసాదించెను. యావే తన సేవకుడు మోషే ద్వారా చేసిన మంచి మాటపట్టులన్ని నెరవేరినవి. ఆయనకు స్తుతి కలుగునుగాక! (1 రాజులు 8,56)

2. ఇక నన్ను ప్రేమతో చూడడా?
ఆయన వాగ్దానములిక చెల్లవా? (కీర్తన 77,8)

3. ఆయన తన దాసుడైన అబ్రహాముకు చేసిన పవిత్ర వాగ్దానమును జ్ఞప్తికి తెచ్చుకొనెను (కీర్తన 105,42)

4. దేవుడు అబ్రాహామునకు ఒసగిన దీవెన క్రీస్తు యేసు ద్వారా అన్యజనులకు అందుటకును విశ్వాసము ద్వారా మనము దేవునిచే వాగ్దానము ఒనర్పబడిన ఆత్మను పొందుటకును క్రీస్తు అట్లు చేసెను (గలతీ 3,14).

5. నా భావము ఏమన, వాగ్దానము వ్యర్థమగునట్లు నాలుగు వందల ముప్పది సంవత్సరముల తదుపరి వచ్చిన ధర్మశాస్త్రము దేవునిచే ధ్రువీకరింపబడిన నిబంధనను రద్దుచేయదు (గలతీ 3,17).

6. ఏలయన, వారసత్వపు హక్కు ధర్మశాస్త్రముపై ఆధారపడి ఉన్నచో, ఇక ఆయన వాగ్దానముపై ఆధారపడి ఉండదు. కాని దేవుడు దానిని అబ్రహామునకు వాగ్దానము చేతనే ప్రసాదించెను (గలతీ 4,18).

7. దాసి వలన పుట్టిన పుత్రుడు శరీర ధర్మము ప్రకారము పుట్టెను కాని స్వతంత్రురాలి వలన కలిగిన పుత్రుడు దేవుని వాగ్దాన ఫలముగ జన్మించెను (గలతీ 4,23).

8. సోదరులారా! అయితే ఈసాకువలె మీరును వాగ్దాన ఫలమగు బిడ్డలు. కాని ఆ దినములలో శారీరకముగ పుట్టిన కుమారుడు ఆత్మ వలన పుట్టిన పుత్రుని హింసించినట్లు ఇప్పుడు జరుగుచున్నది (గలతీ 4,28).

9. మన ప్రభువైన యేసు క్రీస్తు తండ్రియైన దేవుడు స్తుతింపబడును గాక! క్రీస్తు నందు దేవుడు, మనలను ఆశీర్వదించి, మనకు దివ్యలోకపు ప్రతి ఆధ్యాత్మికమైన ఆశీస్సును ఒసగుచున్నాడు (ఎఫెసీ 1,3).

10. దేవుడు తన ప్రజలకొనర్చిన వాగ్దానములపై ఆధారపడిన నిబంధనలతో మీకు సంబంధము లేదు. నిరీక్షణగాని, దేవుడు గాని లేకుండ మీరు ఈ ప్రపంచమున జీవించితిరి (ఎఫెసీ 2,12).

11. సువార్త వలన అన్యులకును యూదులతోపాటు దేవుని దీవెనలలో పాలు లభించును. వారును ఈ శరీరము యొక్క అవయవములే. క్రీస్తు యేసు ద్వారా దేవుడు చేసిన వాగ్దానములో వారును భాగస్తులగుదురు. ఇదియే ఆ పరమ రహస్యము (ఎఫెసీ 3,6).

12. "నీ తల్లిదండ్రులను గౌరవింపుము. అనునది వాగ్దానముతో కూడిన ప్రథమ ఆజ్ఞ. అప్పుడు నీకు క్షేమము కలుగును. నీవు భువి యందు చిరకాలము వర్ధిల్లుదువు" (ఎఫెసీ 6,2-3)

13. లోపల ప్రవేశించి ఆయనతో విశ్రమింప వచ్చునని దేవుడు మనకు వాగ్దానమొనర్చి ఉన్నను, ఆ విశ్రాంతి యందు ప్రవేశింపక మీలో ఎవ్వరైన తప్పిపోవుదురేమో అని మనము జాగరూకులమై ఉందము (హెబ్రీ 4,1).

14. దేవుని పిలుపును పొందినవారు, దేవునిచే వాగ్దానము చేయబడిన, క్రీస్తు ఒక క్రొత్త నిబంధనపు మధ్యవర్తిగా ఉన్నాడు. మొదటి నిబంధన కాలమున ప్రజలు చేసిన దోషముల నుండి వారిని విముక్తులను చేయగల ఒకానొక మరణము సంభవించినందున ఇది సాధ్యమే (హెబ్రీ 9,15).

15. దేవుని సంకల్పమును నెరవేర్చి, ఆయన వాగ్దాన ఫలమును పొందుటకు మీరు ఓర్పు వహింపవలెను (హెబ్రీ 10,36).

16. కొందరు భావించినట్లు ప్రభువు తన వాగ్దానమును నెరవేర్చుట యందు ఆలస్యము చేయడు. అంతేకాక మీతో ఎంతయో ఓపికగా ఉండును. ఏలయన, ఎవరును నాశనము కావలెనని ఆయన కోరడు. కాని అందరును పాపము నుండి విముఖులు కావలెననియే ఆయన వాంఛ (2 పేతురు 3,9).

17. నీతికి నిలయమగు క్రొత్త దివిని, భువిని దేవుడు వాగ్దాన మొనర్చెను. కనుక మనము వానికై వేచి ఉందము (2 పేతురు 3,13).

18. మొదటి నుండియు మీరు వినిన సందేశమును మీ హృదయములయందు పదిల పరచుకొనుట మరువకుడు. మొదటి నుండియు మీరు వినిన సందేశము మీ హృదయములందు నిలిచి యున్నచో మీరు సర్వదా తండ్రి కుమారులతో ఐక్యము నొంది జీవింతురు. ఇదియే ఆయన మనకు వాగ్దానము చేసిన నిత్యజీవము (1 యోహాను 2,24-25).

19. శోధనకు గురియైనను విశ్వాసము కోల్పోని వ్యక్తి ధన్యుడు. ఏలయన, పరీక్ష యందు అతడు ఉత్తీర్ణుడగుటతో అతనికి జీవ కిరీటము ప్రసాదింపబడును. అది తనను ప్రేమించు వారికి దేవుడు వాగ్దాన మొనర్చిన బహుమానము (యాకోబు 2,12).

20. క్రీస్తు యేసు నందున్న జీవమును గూర్చి వాగ్దానము ప్రకారము దేవుని చిత్తానుసారము, తండ్రి దేవుని నుండి, మన ప్రభువగు క్రీస్తు యేసు నుండి, నీకు కృప, కనికరము, సమాధానము (2 తిమోతి 1,2).

# ఆది తల్లిదండ్రుల పాపము



మనలో చాలా మందికి వచ్చే అనుమానం ఏమిటంటే దేవుడు తినవద్దన్న పండును ఆది తల్లిదండ్రులు తిన్నందున, పాపము వచ్చింది. అయితే ఆదాము ఏవమ్మలు ఆ పండు తింటారని దేవునికి తెలుసు. అయినా ఆ చెట్టును దేవుడు ఎందుకు సృష్టించాడు?

చెట్టు పెట్టక పోయినా పాపం చేస్తాం. చేసే అవకాశం ఉంది. పరలోకంలో లూసిఫర్ పాపం చేసినప్పుడు చెట్టులేదు కదా! పాపం చేయడానికి చెట్టు ఎందుకు పెట్టాడు? ఆదామును సృష్టించిన తరువాత, సృష్టిని అప్పగించినప్పుడు, ఆయనకు సృష్టిపై అధికారం వచ్చింది. దేవుడికి సమస్త సృష్టిపైన అధికారం ఉంది. అయితే అది స్వతసిద్ధంగా ఉన్న అధికారం. అయితే ఆదాముకు ఇచ్చిన అధికారం తనకు తానుగా ఇచ్చిన అధికారం. అంటే ఇవ్వబడిన అధికారం. ఇవ్వబడిన అధికారం వేరు, స్వత:సిద్ధంగా ఉన్న అధికారం వేరు. కాబట్టి ఆదాము సృష్టి అంతటిని పరిపాలించగలడు కాని దేవున్ని పరిపాలించలేడు. తనపైన ఇంకొక అధికారి ఉన్నాడన్న విషయం ఆదాము మరిచిపోయే అవకాశం ఉంది. సమస్త సృష్టికి అధికారి అయిన తరువాత అన్నిటిని పరిపాలిస్తున్నప్పుడు ఇక నాకు తిరుగులేదు అనుకునే అవకాశం ఉంది. పరిమితమైన మానవుడికి మతిమరుపు ఉండే అవకాశం ఉంది. పాపం చేయకముందు కూడ మతిమరుపు ఉంది. దేవుడు అనంత జ్ఞాని కాబట్టి ఆయనకు మతిమరుపు ఉండదు. పరిమిత జ్ఞానికి మతిమరుపు ఉంటుంది. అందుకే ఈ విషయం ఆయనకు గుర్తుండాలని దేవుడు ఆ తోటలో ఒక వృక్షాన్ని పెట్టాడు. ఆ తోటలోని అన్ని పండ్లను అతడు తినవచ్చు. కాని ఆ ఒక్క పండును మాత్రం అతడు తినకూడదు. ఆ వృక్షంలో కాని ఆ పండులో కాని ఏమీ లేదు. కాని ఆ తోటలో తిరుగుతున్నప్పుడు, దానిని చూచినప్పుడెల్లా 'నాపైన ఒకడు ఉన్నాడని, ఆయనకు లోబడాలని ఆయనకు అర్ధం కావాలి. అందుకనే అపవాధి శోధనలో ఆయనకు వివరిస్తాడు. ఇది తింటే నువ్వు దేవునితో సమానమై పోతావని,

మీరు దేవునివలే అవుతారని అంటే అక్కడ ఏదో అసమానత ఉంది. అప్పుడు ఈ పండు తింటే నీ స్థాయి దేవుని స్థాయికి ఎదుగుతుందని ఒక అబద్ధం ఆడాడు. అయితే ఆదాము మరిచిపోయినది ఏమిటంటే ఇది స్వత:సిద్ధమైన అధికారం కాదు కదా! ఇది దేవుడిచ్చిన అధికారం కదా! ఇచ్చిన అధికారాన్ని ఎలా కాపాడుకోవాలి? పై అధికారికి లోబడితేనే ఇచ్చిన అధికారం ఉంటుంది. కలెక్టర్ గారు చీఫ్ మినిష్టర్ గారిని, ప్రైమ్ మినిష్టర్ గారిని, ప్రెసిడెంట్ గారిని ధిక్కరిస్తే మరుక్షణం ఆయన కలెక్టర్ కాదు. మన మానవ అధికారాలు ఎలా ఉంటాయంటే అవి పై నుంచి వస్తాయి. పైనుంచి దేవుడిచ్చిన అధికారం తప్ప మరే అధికారం లేదని రోమీయులకు వ్రాసిన గ్రంథం 13వ అధ్యాయంలో సుస్పష్టంగా ఉంది. కాబట్టి ఆదాముకు అర్థం కావాలి, ఇది నా అధికారం కాదు కదా! దేవుడిచ్చిన అధికారం. ఆయన అధికారాన్ని ధిక్కరిస్తే ఉన్న అధికారం పోతుందని తెలియాలి. కాని అది ఆయనకు అర్థం కాలేదు. సాతాను మాట నమ్మాడు. ఈ ఒక్క పండు తింటే దేవుని స్థాయికి వెళ్ళిపోతాను. దేవునితో సమానమైన అధికారాన్ని సంపాదించుకుంటాను అనుకున్నాడు. కాని నిజమేమిటంటే దేవుని అధికారాన్ని దిక్కరించిన మరుక్షణం ఆదాము ఉన్న అధికారాన్ని కోల్పోయాడు. అందుకనే ఈ రోజు తుఫానులు వస్తున్నాయి, అగ్ని పర్వతాలు పేలుతున్నాయి. సునామీలు వచ్చాయి. ప్రకృతిపై దేవుడిచ్చిన అధికారాన్ని కోల్పోయాడు. అందుకనే చెట్టుపెట్టవలసి వచ్చింది.

లూర్ధుస్వామి
బెల్లంపల్లి

## శుభవచనం బైబిల్ క్విజ్‌లో పాల్గొనే వారందరికి శుభవార్త

2020 బైబిల్ క్విజ్ సిరీస్ రద్దు చేయడం జరిగింది. 2021 జనవరి నెల నుండి క్రొత్త సిరీస్‌ను ప్రారంభించాము.

1. ప్రతి నెల అన్ని సరియైన జవాబులు వ్రాసి పంపిన వారి నుండి నెల చివరిలో లాటరీ తీసి దానిలో విజేతలకు బహుమతులు ఇవ్వబడుతాయి.

2. ప్రతి నెల క్రమం తప్పకుండా అన్ని సరియైన జవాబులు వ్రాసి పంపిన వారి పేరు మరియు మార్కులు వ్రాసి ఉంచుతాము. ఇలా అన్ని నెలలు క్రమం తప్పకుండా అన్ని సరియైన జవాబులు వ్రాసి పంపిన వారి నుండి సంవత్సరం చివరిలో లాటరీ తీసి దానిలో విజేతలకు బహుమతులు ఇవ్వబడుతాయి. మొదటి బహుమతి రూ॥ 10,000/-లు, రెండవ బహుమతి రూ॥ 8,000/-లు, మూడవ బహుమతి రూ. 6,000/- సంవత్సరములోని అన్ని పరీక్షలలో పాల్గొన్నవారికి ప్రోత్సహక బహుమతులు ఇవ్వబడుతాయి.

**మీరు ఈ గొప్ప అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరుతున్నాము.**



# తపస్సు కాలం

మనమందరము ఫిబ్రవరి నెల 15వ తేదీ నుండి తపస్సు కాలంలోకి ప్రవేశించబోతున్నాము. ఈ తపస్సు కాలాన్నే ఉపవాస కాలం అని కూడా మనము పిలుస్తాము. యేసు ప్రభువు తన బహిరంగ జీవితాన్ని ఆరంభించక ముందు నలభై రోజులు ఉపవసించినట్లు (మత్తయి 4,2) పరిశుద్ధ గ్రంథం మనకు వివరిస్తుంది. ఉపవాసం, ప్రార్థన, దాన ధర్మముల ద్వారా ఈ తపస్సు కాలాన్ని మనం ఆచరిస్తాము. యేసుప్రభుని శ్రమలు, మరణం మరియు పునరుత్థానాన్ని ఈ కాలంలో ధ్యానిస్తాము.

తపస్సు కాలం ఎలా ఆరంభమైనది అన్న దాని గురించి లోతుగా మనం పరిశీలించుదాం.

**1. రెండు రోజుల ఉపవాసం**

పునరుత్థాన పండుగకు ముందు రెండు రోజులు ఉపవసించడాన్ని 3వ శతాబ్దంలో చూస్తున్నాము. కైసరియాకు చెందిన "యుసెబియుస్" (క్రీ.శ. 339) ఆనాటి పోపు గారికి లేఖను రాస్తూ రెండు రోజుల ఉపవాసాన్ని ప్రస్తావించారు. ఈ రెండు ఉపవాస దినాలు- పెద్ద శుక్రవారం మరియు పవిత్ర శనివారం. "పెండ్లి కుమారుడు ఉన్నంత వరకు విందుకు వచ్చినవారు ఉపవాసము ఉందురా? పెండ్లి కుమారుడు తమతో ఉన్నంత వరకు వారు ఉపవాసము ఉండరు. పెండ్లి కుమారుడు ఎడబాయు కాలము వచ్చును, అపుడు వారు ఉపవాసము ఉందురు". (మార్కు 2, 19-20) ఈ వాక్య భాగాన్ని ఆధారం చేసుకొని వారు రెండు రోజులు ఉపవాసం ఉండేవారు.

**2. ఆరు రోజుల ఉపవాసం**

3వ శతాబ్దంలోనే ఈ రెండు రోజుల ఉపవాస కాలం ఆరు రోజులకు పొడగించడమైంది. పునరుత్థాన పండుగకు ముందున్న ఆరు రోజులను (సోమ-శని) వారు ఉపవాస కాలంగా పాటించే వారు. ఆ శతాబ్దానికి చెందిన క్రైస్తవ గ్రంథాలలో ప్రముఖమైన "డిడస్కాలియా అపోస్తోలోరుమ్" ఈ విషయాన్ని ప్రస్తావిస్తుంది. పాస్క పండుగకు ముందు యూదులు ఏడు రోజుల పాటు పొంగని రొట్టెల పండుగను జరుపుకునేవారు. ఈ ఏడు రోజులను పాస్క పండుగకు సిద్ధపాటుగా భావించేవారు. ఆ సిద్ధపాటు ఉద్దేశంతో కావచ్చు, ఆనాటి క్రైస్తవులు

పునరుత్థాన పండుగకు ముందు ఆరురోజుల ఉపవాస కాలాన్ని పాటించారు.

**3. 40 రోజుల ఉపవాస కాలం**

4వ శతాబ్దపు ప్రారంభ దశలో పునరుత్థాన పండుగకు ముందు 40 రోజుల ఉపవాస కాలాన్ని పాటించడం ఆరంభమైంది. యేసు ప్రభుని 40 రోజుల ఉపవాసమే (మత్తయి 4,2) దీనికి ఆధారం. ఆనాటి క్రైస్తవులలో ప్రముఖులైన అలెగ్జాండ్రియాకు చెందిన అతనేష్యస్ (295-373), యెరూషలేముకు చెందిన సిరిల్ (+386) జాన్ క్రిసోస్టమ్ (+407), ఆరు వారాల ఉపవాస కాలాన్ని ప్రస్తావిస్తున్నారు. పునరుత్థాన పండుగకు ముందు ఉన్న కాలాన్ని వారు ప్రస్తావిస్తున్నారు.

పవిత్ర శుక్రవారం మరియు పవిత్ర శనివారమును ప్రత్యేక ఉపవాస దినములుగా పరిగణించడం వలన ఆ రెండు రోజుల ఉపవాసమును 40 రోజుల ఉపవాసంతో లెక్కించరు. (6×7-2=40)

**4. ఏడు వారాల ఉపవాసం**

పునీత బేసిల్ ద గ్రేట్ గారు (379) కపదోకియా సంఘంలోని 7 వారాల ఉపవాస కాలాన్ని ప్రస్తావిస్తున్నారు. ఈ ఏడు వారాల ఉపవాస కాలంలో ఏడు ఆదివారాలను, పవిత్ర శుక్రవారం మరియు పవిత్ర శనివారములను లెక్కించరు. ఆదివారాలు ప్రభు దినమైనందున వాటిని ఉపవాస కాలంలో లెక్కించరు. పవిత్ర శక్రవారం మరియు పవిత్ర శనివారమును ప్రత్యేక ఉపవాస దినాలుగా పరిగణించడం వలన ఆ రెండు రోజుల ఉపవాసమును ఏడు వారాల ఉపవాస కాలంలో లెక్కించరు. (7×7-7-2=40)


**5. యాభై రోజుల ఉపవాసం**

ఈ యాభై రోజుల ఉపవాస కాలం, పైన చెప్పబడిన ఏడు వారాల ఉపవాసముకు సమానమైనది. దీనినే సీరోమలబార్ శ్రీ సభ పాటిస్తుంది. తపస్సు కాలం పునరుత్థాన పండుగకు యాభై రోజుల ముందున్న ఆదివారంతో మొదలై పునరుత్థాన పండుగతో ముగుస్తుంది. ఉపవాసం విభూది సోమవారంతో ఆరంభమవుతుంది. మనం ఆదివారాలను ఉపవాస దినములుగా పాటించము. పవిత్ర శుక్రవారం మరియు పవిత్ర శనివారం ప్రత్యేకమైన ఉపవాస దినాలు. 50 రోజుల తపస్సుకాలం అని మనం అంటున్నప్పటికీ ఉపవాస దినాలు 40 రోజులు మాత్రమే.

**తపస్సు కాలంలో మనం ధ్యానించవలసిన అంశాలు**

1. జీవిత నూత్నీకరణ
2. యేసు ప్రభుని శ్రమలను స్మరించుట
3. ఉపవాసం మరియు దాన ధర్మాలు చేయుట
4. దేవునితో మరియు మానవులతో సఖ్యపడుట
5. ఆధ్యాత్మిక అభివృద్ధిని పొందుట
6. ఇంద్రియాలను నిగ్రహించుకొనుట

పైన చెప్పబడిన విషయాలన్నీ కేవలం తపస్సు కాలానికి చెందినవి మాత్రం కావు. సంవత్సరమంతా, ఇంకా చెప్పాలంటే జీవితాంతం పాటించాల్సింది. కానీ ఉపవాసదినాలు వీటిని ఆరంభించడానికి మనకు ఒక అవకాశాన్ని అందిస్తున్నాయి. ఇకనైన మనము మారుతామని, తనతో మనష్యులతో సఖ్యపడి జీవిస్తామని దేవుడిచ్చిన అవకాశమే ఈ తపస్సుకాలం. నూతనమైన జీవితానికి ఈ తపస్సు కాలం నాంది పలకాలి. ఆధ్యాత్మికతలో ఎదగడానికి తపస్సు కాలం ఒక మంచి అవకాశం. తపస్సు కాలాన్ని అంతం అని భావించకుండా నూతన జీవితానికి ఆరంభం అని భావించి ముందుకు సాగుదాం. దేవుడు మనలందరిని దీవించునుగాక! ఆమెన్.



గత సంచిక తరువాయి భాగం

**5. ముఖ్య భావాలు**

ఈ గ్రంథ రచయిత లోతైన వేదంత భావాలు కలవాడు. అతని ముఖ్య భావాలను కొన్నిటిని ఇక్కడ పరిశీలిద్దాం.

1. "నెరవేరుట" ఈ పుస్తకంలోని ఒక ముఖ్య భావం. పూర్వవేదంలో ప్రవక్తలు చెప్పిన సంగతులు నూత్న వేదంలో క్రీస్తునందు నెరవేరాయని ఇతడు 43 సార్లు చెప్పాడు. (8,17) యూదుల పూర్వవేదం క్రీస్తు నందు నెరవేరి ఫలసిద్ధినొందింది.

2. పరలోక రాజ్యం అనే భావం ఈ గ్రంథంలో 38 పర్యాయాలు వస్తుంది. (13,44) కొన్ని పర్యాయాలు ఇది దైవరాజ్యం అని కూడ పేర్కొనబడింది. పరలోక రాజ్యమంటే దేవుని పరిపాలనం. ఇది నరుల హృదయాల్లో నెలకొంటుంది. క్రీస్తు ద్వారా సిద్ధిస్తుంది.

3. ఇది క్రైస్తవ సంఘాన్ని వర్ణించే సువిశేషం. (16,18) ఈ గ్రంథంలో 18వ అధ్యాయం విశేషంగా ఈ శ్రీసభను వర్ణిస్తుంది. దేవుడు పాతనిబంధనలోని యిస్రాయేలు సమాజాన్ని విడనాడి దానికి బదులుగా క్రొత్త నిబంధనలోని శ్రీసభను ఎన్నుకొన్నాడు. (21,43) ఈ గ్రంథానికి "తిరుసభ సువిశేషం" అని కూడ పేరు. తొలినాటి తిరుసభ తన ఆరాధనకు, సువార్త ప్రచారానికి, జ్ఞానోపదేశ సేవకు దీన్ని ప్రచురంగా వాడుకొంది.

**4. క్రీస్తు దర్శనం :** క్రీస్తు, యూదులు ఎదురుచూచిన మెస్సియా, దావీదు కుమారుడు, రాజు, పూర్వప్రవక్తల ప్రవచనాలను నెరవేర్చినవాడు అని ఈ గ్రంథకర్త సవివరంగా వివరించాడు. ఈ పుస్తకం క్రీస్తు ఉత్థానానంతరం 50 ఏండ్లకు వ్రాయబడింది. కనుక ఈ గ్రంథం ప్రకారం క్రీస్తు ఉత్థితుడై మహిమను పొంది, సర్వాధికారాన్ని బడసి తిరుసభలో నెలకొనివుండి దాన్ని నడిపించే ప్రభువు (28,18-20) ఆ సభ సభ్యులు ప్రార్థన చేసికొనేటప్పుడు అతడు వారికి ప్రత్యక్షమౌతాడు. (18,20) లోకాంతంలో న్యాయాధిపతిగా విచ్చేస్తాడు (25,31).

ఈ గ్రంథం క్రీస్తు బోధలకు అధిక ప్రాముఖ్యం ఇస్తుంది. దీనిలో కన్పించే క్రీస్తు ప్రధానంగా బోధకుడు. అతడు నూత్న మోషే. పాతనిబంధనలో

మోషేలాగా క్రొత్త నిబంధనలో క్రీస్తు ఉపదేశకుడు, ధర్మశాస్త్ర ప్రదాత.

5. ఈ గ్రంథం క్రైస్తవ మతాచరణకూ పుణ్యార్జనకూ ప్రాముఖ్యమిస్తుంది. క్రీస్తుని వట్టిగనే ప్రభూ ప్రభూ అని సంభోదించేవాడు కాక తండ్రి చిత్త ప్రకారం జీవించేవాడు పరలోక రాజ్యం చేరతాడు (7,12).

**6. ప్రసిద్ధి**

నాల్గు సువిశేషాల్లోను దీనికొచ్చిన ప్రసిద్ధి మరి దేనికీ రాలేదు. ప్రాచీన తిరుసభ ఈ గ్రంథాన్ని జ్ఞానోపదేశానికి వాడింది. క్రీస్తుని గూర్చి నేడు మన విశ్వాసులకు తెలిసిన అంశాలు చాలావరకు ఈ సువిశేషంలోనివే. నాల్గింటిలోను ఇది క్రీస్తుని గూర్చి ఎక్కువ వివరాలను తెలియజేసే సంపూర్ణ సువిశేషం.

**7. గ్రంథనిర్మాణం**

ఈ పుస్తకంలో ఓ క్రమబద్ధమైన రచనా ప్రణాళిక కన్పిస్తుంది. రచయిత గ్రంథాన్ని క్రీస్తు చేసిన ఐదు ప్రధాన ఉపన్యాసాలుగా విభజించాడు. ఒక్కో ఉపన్యాసానికి ముందు క్రీస్తు జీవిత సంఘటనలను కొన్నింటిని పొందుపరచాడు. వీటిని ఆఖ్యాన భాగాలు అంటారు. ఈ ఐదు ఉపన్యాసాలు పూర్వవేదంలోని ఆది పంచకంలో వచ్చే ఐదు గ్రంథాలకు సమానమని రచయిత ఉద్దేశం. క్రీస్తు నూత్న మోషే అని గ్రంథకర్త భావం. మోషే ధర్మశాస్త్రం పూర్వవేదంలోని తొలి ఐదు గ్రంథాల్లో ఇమిడి ఉన్నట్లే క్రీస్తు ధర్మశాస్త్రం ఈ సువిశేషంలోని ఐదు ఉపన్యాసాల్లో ఇమిడి ఉందని అతని ఉద్దేశం. ఇక ఈ ఐదు భాగాలను క్రీస్తు బాల్యాన్ని ఉపోద్ఘాతంగా చేర్చాడు. క్రీస్తు మరణోత్థానాలను అంత్యభాగంగా చేర్చాడు. కనుక ఈ గ్రంథం ఐదు ఉపన్యాసాలుగాను, ఏడు భాగాలుగాను తయారైంది. గ్రంథాన్ని ఈ క్రింది విధంగా విభజించవచ్చు.

**అధ్యాయాలు 1-2 క్రీస్తు బాల్యం**

**భాగాలు**

1 3-4 ఆఖ్యానం - క్రీస్తు పరిచర్య ప్రారంభం
5-7 ఉపన్యాసం - పర్వత ప్రసంగం
2 8-9 ఆఖ్యానం - క్రీస్తు అద్భుతాలు
10 ఉపన్యాసం - ప్రేషితులకు నియమాలు
3 11-12 ఆఖ్యానం-పరిసయ్యులు క్రీస్తుని ఎదిరించడం
13 ఉపన్యాసం - దైవ రాజ్యపు సామెతలు
4 14-17 ఆఖ్యానం-శిష్యులకు తర్ఫీదు ఈయడం
18 ఉపన్యాసం-సంఘ సభ్యుల పరస్పర క్షమాపణం
5 19-23 అఖ్యానం-యూదులు క్రీస్తుని ఎదిరించడం
24-25 ఉపన్యాసం - దైవరాజ్యం రాకడ
అధ్యాయాలు 26-28 క్రీస్తు మరణోత్థానాలు

ఈ క్రింది వివరణంలోపాఠకులకు సులువుగా బోధపడటానికిగాను ఈ గ్రంథాన్ని ఆరు భాగాలుగా విభజిస్తున్నాం. చదవరులు మత్తయి సువిశేషంలోని ఒక్కో అంశాన్ని ముందుగా చదువుకొని తర్వాత ఈ వివరణను చదువుకోవాలి. లేకపోతే ఈ నోట్సు అయోమయంగా ఉంటుంది. ఇక, ఈ ఆరు భాగాలు ఇవి.

1. క్రీస్తు జననం 1-2
2. క్రీస్తు వేదబోధకు సిద్ధంగావడం 3-4
3. గలిలియలో వేదబోధ 5-16, 12
    1. పర్వత ప్రసంగం 5-7
    2. ఆరోగ్యదాతగా క్రీస్తు 8-9
    3. వేదబోధక ప్రసంగం 10
    4. క్రీస్తు పట్ల వ్యతిరేకత 11-12
    5. ఉపమానాలు 13
    6. దైవరాజ్య విస్తరణమూ శిష్యులు 13,53-16,12
4. యెరూషలేము ప్రయాణం 16,13-20, 34
5. యెరూషలేము బోధ 21-25
6. మరణోత్థానాలు 26-28



# "పిల్లలూ! యేసయ్య మిమ్ములను పిలుస్తున్నాడు"

**ప్రియమైన చిన్ని బిడ్డలారా!**

**"తండ్రిని ఆదరించువాడు దీర్ఘాయుష్మంతుడగును. తల్లిని సంతోషపెట్టువాడు దేవునికి విధేయుడైనట్లే" తండ్రి ఆశీస్సుల వలన బిడ్డల గృహములు వృద్ధి చెందును. తల్లి శాపము వలన పిల్లల కొంపలు కూలిపోవును". సీరా 6,9**

తల్లిదండ్రులను గౌరవించటం వారిని ఆదరించటం మనం బాలయేసు నుంచి నేర్చుకోవాలి. ఆయన దైవ కుమారుడయినప్పటికి మరియతల్లికి సాకుడు తండ్రి అయిన జోజప్ప గారికి విధేయుడై జీవించారు. "అంతట యేసు వారితో నజరేతుకు తిరిగివచ్చి తల్లిదండ్రులకు విధేయుడై ఉండెను" (లూకా 2,15). తల్లిదండ్రులను గౌరవించటం ద్వారా మనము దైవ ఆజ్ఞలను పాటిస్తున్నాము. యేసయ్య చెబుతున్నారు కదా! "నా ఆజ్ఞలను స్వీకరించి పాటించువాడే నన్ను ప్రేమించువాడు. నన్ను ప్రేమించువాడు నా తండ్రి వలన ప్రేమింపబడును. నేను వానిని ప్రేమించి వానికి నన్ను తెలియపరచు కొందును (యోహాను 15,21).

యేసయ్యా మనల్ని శాశ్వత ప్రేమతో ప్రేమిస్తున్నారు. అనే సత్యాన్ని సిలువపై మన కోసం మరణించి చూపించారు. మరి మన ప్రేమను ఎలా చూపిద్దాం? యేసయ్య ఆజ్ఞలను పాటిద్దాం. తల్లిదండ్రులను గౌరవించి ప్రేమిద్దాం. అలా మనం చేసినప్పుడు యేసయ్య మనకు దగ్గరవుతారు. మనలను ఆయన మార్గములో చేయి పట్టుకొని, భుజాలపై కూర్చోబెట్టుకుని నడుస్తారు, నడిపిస్తారు. తల్లిదండ్రులను, పెద్దలను, గురువులను గౌరవిద్దాం మరియు ప్రేమిద్దాం. వారిని సంతోషపెట్టడానికి చిన్న చిన్న త్యాగాలను చేద్దాం.

**నీతోనే నీలోనే సాగిపోతానయా**
**నా ప్రేమ నువ్వే యేసయ్యా**
**నీ రెక్కల చాటున ఉంటున్న ఉంటానేనయ్యా**
**అని పాడుదాం...ఆడుదాం....**

బాలయేసును ఎక్కువగా ఆరాధిద్దాం. ఆయన మనల్ని అమితంగా దీవిస్తాడు.

## ధ్యాన కేంద్ర నిర్మాణము కొరకు ప్రార్థన

ప్రభువా, నీ నామ మహిమ కొరకు మరియు ఆదిలాబాద్ గురుపీఠంలో సువార్త వ్యాప్తి కొరకు మేము నిర్మిస్తున్న ధ్యానకేంద్రాన్ని ఆశీర్వదించండి. ఎటువంటి ఆటంకములు లేకుండా దానిని సకాలంలో పూర్తి చేయుటకు తద్వారా మీ సువార్తను ప్రకటించుటకు మాకు అనుగ్రహం దయచేయమని ప్రార్థించుచున్నాము. ఆమెన్.

## జీవస్వరం మాసపత్రిక తపస్సు కాలంలో యిర్మీయా గ్రంథం వ్రాసే పోటీ

తపస్సు కాలంలో పరిశుద్ధ గ్రంథంలో ఎక్కువ సాన్నిత్యాన్ని పెంచుకొని, ధ్యానించడానికి వీలుగా జీవస్వరం మాసపత్రిక మీ అందరికి ఒక సదవకాశాన్ని అందిస్తుంది. ఫిబ్రవరి 15వ తేదీ నుండి ఏప్రిల్ 03వ తేదీ వరకు ఉన్న తపస్సు కాలంలో యిర్మీయా గ్రంథంను వ్రాయాలి. వ్రాసిన ప్రతిని ఏప్రిల్ 15వ తేదీలోపు "బిషప్స్ హౌస్, మంచిర్యాల"కు పంపించాలి. యిర్మీయా గ్రంథాన్ని వ్రాసిన తరువాత దానిని మంచిగా తయారుచేసి, మీ వివరాలను వ్రాసి మాకు పంపించండి. మీరు వ్రాసిన గ్రంథాన్ని పరిశీలించిన తరువాత సరిగ్గా ఉన్న గ్రంథాలను వ్రాసిన వారి పేర్లనుండి లాటరీ తీసి విజేతలను ప్రకటించడం జరుగుతుంది. వ్రాత (Hand writing) గానీ, అలంకారం (Beauty) గానీ విజేతను నిర్ణయించడానికి కారణాలు కావు. ఏ భాషలోనైనా వ్రాయవచ్చు

**మొదటి బహుమతి - రూ॥ 3000**

**రెండవ బహుమతి - రూ॥ 2000**

**మూడవ బహుమతి- రూ॥ 1000**

# శుభవచనం బైబిల్ క్విజ్

**ఉపదేశకుడు గ్రంథము 1-12 అధ్యాయాలు**

పేరు ..........................ఇంటి పేరు......................విచారణ ............................

**I. క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయండి** ఫోన్ నెంబర్................................

1) భగవంతుడు తనకిష్టుడైన నరునికి.............................., ......................సంతోషము దయచేయును.

2) మూర్ఖుని మాటలు ఎలా ప్రారంభమగును?

3) ఒక నరుడు ఏకాకిగా నున్నాడు. అతనికి.............................., ....................................లేరు.

4) నరుడు జీవించినంత కాలము అతను చేయు పనులు ఎలా ఉండును?

5) అన్నింటిలో సాగుచేయబడిన పొలములన్న రాజ్యమునకు ..........................వుండుట ప్రయోజనకరము.

6) బుద్ధిమంతుని పలుకులు అతడికి ఏమి తెచ్చిపెట్టును?

7) విలువగల సుగంధముల కంటె ఏమి మెరుగు? పుట్టిన రోజు కంటె ఏమి విలువైనది?

8) ఎక్కువగా మాటాలాడుట నిక్కముగా ................................దాని వలన ఎట్టి ..........................లేదు.

9) మోసము చేయు విజ్ఞాని .................................................అగును.

10) బుద్ధిహీనుల .................................... ఆలించుటకంటె విజ్ఞానులచే చీవాట్లు తినుట మేలు.

11) ఎవరి పలుకులు అతడికి గౌరవం తెచ్చిపెట్టును?

12) ఎక్కువ ...........................................విచారము తెచ్చును.

13) బలము కంటె ఏమి గొప్పదని నెనేంచితిని?

14) ..................కొక సమయము, .....................కొక సమయము, ....................... కొక సమయము, పెరికి వేయుట కొక సమయము కలదు.

15) దుర్మార్గులు నూరు ........................................... చేసి కూడ బ్రతికిపోవచ్చును. అయినను దేవునికి లొంగియుండినచో అన్ని..........................................జరుగును.

16) నరులు చేసిన పనులు.............................కావచ్చును, ..........................................కావచ్చును, ...............................................కావచ్చును.

17) అప్పుడు .................................... గొలుసు తెగిపోవును.

18) నేనీ ..............................నరులు చేయు..........................................గమనించితిని.

19) ........................, .............................., .............................శాంతికి ఒక సమయము కలదు.

20) డబ్బును కోరుకొను వారికి అది ......................................................................లభింపదు.

21) కాని ఈ ......................................................................వ్యర్థమే.

22) కొన్ని రాష్ట్రాలలో ............................................. పేదలను పీడించి వారి హక్కు భంగపరచి వారికి .............................................చేసినచో నీవేమి ఆశ్చర్య పడనక్కర లేదు.

23) దేవుని పట్ల ................................................చూపు వారికి ఈ రెండింటను విజయం కలుగును.

24) ......................................................................రచనకు అంతము లేదు.

25) ..........................................మనోజ్ఞమైనది.........................చూచి నేత్రములు ఆనందించును.

**శుభవచనం బైబిల్ క్విజ్ జవాబు పత్రాన్ని విచారణ గురువుల ద్వారా గానీ, పోస్టు రూపంలో గానీ మార్చి నెల 5వ తేదీలోపు మాకు పంపించాలి.**

**వచ్చే నెల పాఠ్యాంశం: పరమ గీతము 1-8 అధ్యాయాలు**

# ఇంద్రధనుస్సు

"నా ప్రాణమా! నీకు అనేక సంవత్సరములకు సరిపడు గొప్ప సంపదలున్నవి. సుఖముగా ఉండుము. తిని, త్రాగి ఆనందింపుము. కాని దేవుడు అతనితో ఓరి! అవివేకి! ఈ రాత్రికే నీ ప్రాణములు తీసివేయబడును. అపుడు నీవు కూడబెట్టినది ఎవనికి చెందును?" (లూకా 12,19-20). యేసు ప్రభు చెప్పిన లోభివాని ఉపమానమును తెలిపే ఈ చిత్రాన్ని రంగులమయం చేద్దాం.



**పేరు:..................................వయస్సు........తరగతి........స్థలం.................**

__సూచన :__

1. కేవలం 15 సం॥ల లోపు పిల్లలే ఈ పోటీలో పాల్గొనాలి.
2. రంగులు నింపిన చిత్రాన్ని మీ విచారణ గురువుల ద్వారా గానీ, పోస్టు రూపంలోగానీ మార్చి నెల 5వ తేదీలోపు మాకు పంపించాలి.



# నిజమైన ప్రేమ

మానవ సృష్టి అవతరణకు మూలం దేవుని ప్రేమ. ఈ ప్రపంచములో అత్యంత ఆసక్తి కలిగించే విషయాలలో మొదటి స్థానంలో నిలిచేది ప్రేమ అని చెప్పవచ్చు. మానవులందరి చేత పలుకబడే మాట, ఎక్కువగా అపార్థం చేసుకోబడుతున్న మాట ప్రేమ. మనం ఈ లోకంలో అనేక రకములైన ప్రేమలను గమనించవచ్చు. తల్లిదండ్రుల, పిల్లలకు మధ్య ప్రేమ, సహోదరి సహోదరుల మధ్యగల ప్రేమ. బంధువులు సన్నిహితుల మధ్య ప్రేమ, భార్య భర్తల మధ్య ప్రేమ.

పరిశుద్ధ గ్రంథం నిజమైన ప్రేమను మనకు తెలియజేస్తుంది. ప్రేమ అనగా త్యాగానికి, సహనానికి, సమర్పణకు, నిర్మలత్వానికి, పవిత్రతకు మాతృక అని పరిశుద్ధ గ్రంథం సెలవిస్తుంది. ప్రేమ అంటే దేనికోసమో పరితపించేది కాదు. 1 కొరింథీ, 13 అధ్యాయంలో ప్రేమ అనగా ఏమిటో మనకు వివరిస్తుంది. మనము తల్లి గర్భమున రూపొందింపక మునుపే మనలను ఎన్నుకున్న ప్రేమ, యేసయ్య ప్రేమ (యిర్మీయా 1,5). తల్లి తన పసికందును మరచిన మరచునేమో కాని నేను నిన్ను మరువను అని వాగ్దానం చేసిన ప్రేమ (యెషయా 49,15) తన ప్రేమకు నిదర్శనంగా ఆయన తన ఏకైక కుమారుని మనకై భువికి పంపించిన నిజమైన ప్రేమ (యోహాను 3,16). నీవు నన్ను ఎంతగా ప్రేమిస్తున్నావు? అని అడిగిన మానవాళికి ఇదిగో ఇంతగా ప్రేమించుచున్నాను అని కలువరి సిలువలో ఘోర మరణం పొంది, మృత్యుంజయుడై తిరిగి లేచిన శాశ్వత ప్రేమ (యిర్మీయా 31,3).

నా ప్రియ స్నేహితులారా, ఒకసారి ఆత్మ పరిశీలన గావించుకుందాం. క్రీస్తు బిడ్డలము అని చెప్పుకొనుచున్న మనం నిజముగా ఆయన ప్రేమకు వారసులముగా ఉన్నామా? ఆయన మాదిరిగా ప్రేమ కలిగి ఉండి, దానిని ఇతరులకు పంచుతున్నామా? లేక ఈ లోకానుసారముగా జీవిస్తూ ఆయన ప్రేమను దూరం చేసుకున్నామా? "నేను మిమ్ము ప్రేమించినట్లు, మీరును ఒకరిని ఒకరు ప్రేమించుకొనుడు" (యోహాను 13,34) అని యేసయ్య మనలను ఆజ్ఞాపించి ఉన్నాడు. ఆయన ప్రేమలో షరతులు లేవు. స్వార్థం లేదు, కపటము లేదు, మోసం లేదు. మనము కూడా ఇలాంటి ప్రేమను కలిగి ఉన్నప్పుడే ఆయన ఆజ్ఞను పాటించిన వారమవుతాము.

దేవుడు ప్రతీ ఒక్కరి యెడల ఒక ప్రణాళిక కలిగి ఉన్నాడు. ఈ లోకంలో మనలను ఎవరు ప్రేమించిన, ప్రేమించక పోయినా, మనం ఎలా ఉన్నా, ఎలాంటి పరిస్థితుల గుండా వెళ్ళుచున్నా ఎలాంటి వారము అయినా ఎల్లప్పుడు మనలను విడువక, ఎడబాయక ప్రేమించేవాడు యేసయ్య మాత్రమే. వాడిపోయి రాలిపోవు అడవి పూలకు అందమిచ్చిన యేసయ్య, రక్తమిచ్చి కొన్న మనలను మరచిపోతాడా? ఎన్నటికి మరువడు. పరిశుద్ధ గ్రంథం మొత్తంలో 365 సార్లు "భయపడకుము నేను నీకు తోడై ఉంటాను" అని దేవుడు మనకు అభయమిస్తున్నాడు. మాట ఇచ్చి తప్పేవాడు కాదు మన దేవుడు.


"దేవా, నా యెడల నీ ప్రణాళిక ఏదైనా సరే, నీ చిత్తమే నా యెడల జరిగించుము తండ్రి అని మన జీవితాలను ఆయన సన్నిధిలో సమర్పించుకొని, ఆయన ప్రేమను తెలుసుకొని, ఆయన ఆజ్ఞానుసారము అందరి యెడల ప్రేమ కలవారమై జీవించినట్లైతే ఆయన ప్రేమ మన వెన్నంటి ఉంటుంది.

దేవుడు మన అందరిని దీవించునుగాక! ఆమెన్.


**"నా జీవితకాలమెల్ల ప్రభువుపై కీర్తనలు పాడెదను. నేను బ్రతికి యున్నంత కాలము అతని స్తుతులను పాడెదను"**

**(కీర్తన 104,33)**

# బైబిల్ దృశ్యమాలిక


కొన్ని నెలల తరువాత జోసఫ్‌ని మధ్యదరా ప్రాంత వ్యాపారులు ఐగుప్తులో బానిసగా అమ్మటానికి బజారులో పెట్టారు.
యాభై వెండి నాణెములు
100
115
!!
120
130
300 వెండి నాణెములు
300 ఒకటో సారి, రెండో సారి, మూడో సారి
!!?
!!!
పోతీఫర్ అనే సైన్యాధిపతి జోసఫ్‌ను కొన్నాడు.
నీ వెవరు?
నీ పేరేమిటి?
!


!
ఈ రాత్రికి ఈ పాకలో నిద్రపో! రేపు పని ప్రారంభించుదువు గాని!.....
నా ఆశలు నిరాశలయ్యాయి
ఏయ్! కలకంటున్నావా?
?
పాకలో జోసఫ్
ఈ శ్రమ భరించలేను. నా శరీరం కమిలిపోతుంది.


మా నాన్న ఏం చేస్తున్నాడో నా గురించి ఏడుస్తూ ఉండి ఉంటాడు. మా అమ్మ బ్రతికుంటే.......
ఏడ్చి బాధపడినందువల్ల లాభం ఏమిటి?
కొన్ని నెలలు గడిచాయి.
యజమాని, ఈ ఏడాది మన పంట అద్భుతంగా పండింది.
అంతా దేవుని దయ

# శుభవచనం బైబిల్ క్విజ్ జవాబులు

## సామెతల గ్రంథము 16-31 అధ్యాయాలు

1) దీవింపుమని (16,3)
2) దివ్యనామము (18,10-11)
3) బాధించువాడు, తల్లిని, సిగ్గు మాలినవాడు (19,26)
4) దుష్టులను, అసూయ, దైవభక్తితో (23,17)
5) మనసును, పరిశీలించి (24,12)
6) ఉద్దేశములను (16,2)
7) గోతిలో, దొర్లించిన రాయి (26,27)
8) క్రూరము, అసూయ, ఘోరమైనది (27,4)
9) సంతృప్తి (29,17)
10) గృహిణి, పగడముల (31,10)
11) బంగారములను, ప్రభువు (17,3)
12) కటిక చీకటిలో ఆరిపోవును (20,20)
13) దీర్ఘాయువు, పరుల మన్నన, న్యాయము (21,21)
14) పేదలకోపు, పీడించును (22,23)
15) ఆపదలనుండి (21,23)
16) ప్రాకారములు లేకుండ రక్షణను కోల్పోయిన నగరము వంటివాడు (25,28)
17) సుఖము (28,14)
18) అసత్యము (30,5)
19) మొదట తీయగానే ఉండును. కాని అటు తరువాత అది ఇసుకను నమలినట్లుగా నుండును (20,17)
20) ఒడిసెలలో రాతిని గట్టిగ బిగించుట వంటిది (26,8)
21) ప్రత్యపకారము (20,22)
22) జ్ఞానుల, బోధలను (22,17)
23) సంతసింప వలదు (24,17)
24) మంచి పేరు మిన్న (22,1)
25) ప్రభువు అసత్యపలుకులను, సత్యమును (22,12) (ఈ ప్రశ్నకు అందరికి మార్కు ఇవ్వబడును)

**వచ్చే నెల పాఠ్యాంశం: పరమ గీతము 1-8 అధ్యాయాలు**

# శుభాకాంక్షలు అందించండి



**జన్మదినం, వివాహము, వివాహ వార్షికోత్సవ, విచారణ పండుగలను పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలియజేయాలనుకునేవారికి ఇదొక సదావకాశం. మీరు మీ ఫోటోను, ప్రచురించవలసిన వార్తను పంపించినట్లయితే మేము మీ తరుపున ఈ మాసపత్రికలో శుభాకాంక్షలు ప్రచురిస్తాము.**

బ్లాక్ & వైట్ ఫుల్ పేజీ రూ. 1000/-

బ్లాక్ & వైట్ ఆఫ్ పేజీ రూ. 500/-

బ్లాక్ & వైట్ క్వాటర్ పేజీ రూ. 250/-

ఈ సదావకాశమును వినియోగించుకొని మీ కుటుంబ సభ్యులకు, బంధు మిత్రులకు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు తెలియజేయండి.

**వివరాలకు సంప్రదించండి**

9440874028

**రచయితలారా, గమనించండి! వెంటనే రచనలు పంపండి!**

ఆధ్యాత్మిక స్ఫూర్తినిచ్చే రచనలు, కథానికలు, కవితలు, పిల్లల కథలు, మన విశ్వాసం గురించిన వివిధ అంశాలపై సామాజిక స్ఫూర్తినిచ్చే రచనలు వెంటనే పంపండి. **మీ రచనలు ప్రతినెల 12వ తేదిలోగా చేరాలి.** అలస్యంగా వచ్చే రచనలు పరిశీలింపబడవు.

**వివరాలకు సంప్రదించండి**

9398764408

**ఈ పత్రికను పొందాలనుకునే వారు మీ వివరాలు, అడ్రస్ మాకు పంపించండి**

**వార్షిక చందా 120 రూ॥లు**

**మా అడ్రస్**

**జీవస్వరం**

బిషప్స్ హౌస్, మంచిర్యాల - 504 208

మంచిర్యాల జిల్లా, తెలంగాణ

Cell : 9398764408, e-mail : jeevaswaramadilabad@gmail.com